ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గుంటూరు జిల్లా పెదకాకానిలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో జెండాను ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్

హక్కుల కోసం మేడే స్ఫూర్తితో పోరాటం

- ప్రభుత్వాల కుట్రలను కార్మికులు, ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలి
- మేడే ఎర్రజెండా ఆవిష్కరణల్లో నాయకుల పిలుపు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నినదించిన కార్మికవర్గం

ప్రజాశక్తి - పెదకాకాని

మే డే స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గుంటూరు పల్నాడు జిల్లాల్లోని పలుచోట్ల ఎర్రజెండాలను ఎగురవేశారు. మేడే నేపథ్యంలో, కార్మిక హక్కులపై వివరించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో సిఐటియు పతాకాన్ని నేతాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షతన జరిగిన సభలో నేతాజీ మాట్లాడుతూ 139 ఏళ్ల క్రితం ఎనిమిది గంటల పని దినం సాధనే లక్ష్యంగా 1986లో అమెరికా చికాగో పట్టణంలో ప్రారంభమైన పోరాటం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు విస్తరించి చట్టబద్ధమైన హక్కుగా అమలులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న పాలకులు ఆ చట్టాలను తూట్లు పొడుస్తూ కార్మిక చట్టాలకు రద్దుచేసి వాటి స్థానంలో లేబర్

గుంటూరులోని అశోక్ నగర్‌లో కార్మికులతో కలిసి జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఇతర నాయకులు

కోడ్‌లు తోస్తున్నారని, ఎనిమిది గంటల పని దినం స్థానంలో 10-12 గంటల వరకు పని చేయించుకునే వెసులుబాటు కల్పించారని విమర్శించారు. దీనిని ఆసరాగా చేసుకొని ఇటీవల యాజమానుల ప్రతినిధులు రోజుకు 15 గంటలు పని చేయాలని ఆదివారం కూడా సెలవు లేకుండా పనిచేయాలని మాట్లాడుతున్నారని, ఆ విధానాలు రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే పిఎఫ్, ఇఎస్ఐ తదితర సంక్షేమ పథకాలు చట్టాల్లో ఉన్న ఆచరణలో కార్మికులకు అమలు జరగడం లేదని చెప్పారు. కార్మిక చట్టాలను అమలు చేయని యాజమానులపై విధించే ఆంక్షలు, జరిమానాలు, శిక్షలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తగ్గిస్తోందని, దీనివల్ల కార్మిక సంక్షేమ చట్టాలు అమలు చేయకుండా పూర్తిగా ఎగవేసేందుకు యాజమాన్యాలకు వీలు ఏర్పడిందని విమర్శించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం తదితర సమస్యలతో సతమత మవుతున్న కార్మికవర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు పిడుగుపాటులాగా తయారు అవుతున్నాయని, వాటిని ▶ 2లో



తుళ్లూరులో దళితుని ఇంటి గేటు లోపలకి విసిరేసిన ఆహ్వాన పత్రిక

మోడీ సభకు ఆహ్వానంలో దళితులపై వివక్ష

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రధాని మోడీ సభకు రావాలంటూ రాజధాని గ్రామాల్లో ఆహ్వాన పత్రికలను అందజేయడంలో దళితుల పట్ల వివక్ష ప్రదర్శించడం సరికాదని కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్ అన్నారు. గురువారం ▶ 2లో

అమరావతికి చట్టబద్ధత దక్కేనా?

- ప్రధాని హామీ కోసం రైతుల ఎదురుచూపులు
- పదేళ్లయినా పిన్ కోడ్, ఎస్‌టిడి, ఐఎస్‌డి కేటాయించని కేంద్రం
- పల్లో-పట్టణమో తెలియకుండా రాజధాని నిర్మాణాలు
- పట్టాలెక్కని మెగా కార్పొరేషన్-కాగితాల్లో నగరాలు, అన్ని గ్రామాలే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధానికి అమరావతికి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ప్రకటించడంతో ఈ ప్రాంత వాసులంతా తల్లడిల్లిపోయారు. ప్రధానంగా రాజధాని కోసం భూములిచ్చిన రైతుల భవిష్యత్తు అంధకారంలో చిక్కుకుంది. గత ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానులకు వ్యతిరేకంగా ▶ 2లో

కళ్లముందే నీళ్లల్లో మునిగి.. కృష్ణానదిలో బాలుడు మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి

మురారి (ఫైల్)

కృష్ణానదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన మురారి (14) కుటుంబ సభ్యులతో కలిసి మూడ్రోజుల క్రితం తాడేపల్లి మహానాడులోని ఓ ధ్యాన కేంద్రానికి వచ్చారు. బుధవారం సాయంత్రం కుటుంబ సభ్యులందరూ కృష్ణానదిలో స్నానానికి దిగారు. ఆ సమయంలో బాలుడు నదిలో మునిగి మృతి చెందాడు. మృతుని కుటుంబం దిగిన ప్రాంతంలో సుడిగుండాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటిదాకా తమతో పాటు ▶ 2లో

మోడీ సభకు ఆహ్వానంలో దళితులపై వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

తుళ్లూరులో ఆయన మాట్లాడుతూ రాజధాని 29 గ్రామాల్లో రైతులను మోడీ సభకు రావాలని ఆహ్వానిస్తూ వెలుగు, పంచాయతి, సచివాలయం సిబ్బందితో పాటు కొంతమంది రైతులు, మహిళలు ఆహ్వాన పత్రికలు అందజేశారని ఆయన చెప్పారు. కొంతమంది ఇళ్లకు వెళ్లి బొట్టుపెట్టి, గౌరవ ప్రదంగా ఆహ్వాన పత్రికను చేతిలో పెట్టి మరీ ఆహ్వానించారని, దళితుల విషయంలో మాత్రం అవమానకరంగా వ్యవహరించారని మండిపడ్డారు. దళితుల ఇళ్ల బయటి గేటులోంచి ఆహ్వాన పత్రికను విసిరేసి పోయారని, ఇది దళితుల పట్ల చిన్నచూపు కాదా? అని ప్రశ్నించారు. ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

కృష్ణానదిలో బాలుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

తమ కళ్ల ముందు కేరింతలు కొట్టి ఆనందాలు పంచుకున్న కన్నబిడ్డ మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమరావతికి చట్టబద్ధత దక్కేనా?

(మొదటి పేజీ తరువాయి)

1631 రోజులు ఉద్యమం చేశారు. ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలన్న డిమాండ్‌ను వైసిపి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. మూడు రాజధానులే తమ రాజకీయ ఏజెండా అని ప్రకటించి ఎన్నికల్లో పోటీ చేసిన వైసిపి పరాజయం పాలైంది. మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చినా తమ భవిష్యత్తుపై రాజధాని రైతుల్లో ఆందోళన నెలకొంది. మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తే తమపరిస్థితి ఏమటన్న ప్రశ్న రైతుల మనస్సులను ఆందోనకు గురి చేస్తోంది. ఇటీవల రాజధాని రైతులతో సమావేశమైన సిఎం చంద్రబాబు వద్ద వారు తమ అనుమానాలను వ్యక్తం చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని చంద్రబాబు రాజధాని రైతులకు హామీ ఇచ్చారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కాకుండా పార్లమెంటులో చట్టం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోడీ శుక్రవారం రాజధానికి వస్తున్న నేపథ్యంలో ఆయన చేత చెప్పించాలని రైతులు కోరుతున్నారు. అయితే ప్రధాని ఇందుకు అంగీకరిస్తారా? ఆయన అమరావతి రైతులకు భరోసా కల్పించేలా చట్టం తెస్తామని హామీ ఇస్తారా? అన్న అంశంపై రైతుల్లో సందేహాలు నెలకొన్నాయి.

గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతుల్లో అభద్రత నెలకొందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం ఆయన ప్రధాని సభా వేదిక ను పరిశీలించిన తరువాత మాట్లాడుతూ గతంలో ఏ విభజిత రాష్ట్రానికి కూడా ఇలా రాజధాని విషయంలో చట్టం పార్లమెంట్‌లో చేయలేదన్నారు. అవసరమైతే రైతుల కోరిక మేరకు పార్లమెంట్‌లో చట్టం తెచ్చే యోచన చేస్తామన్నారు. రాజధాని అమరావతికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి వరకు మౌలికంగా కొన్ని ప్రాథమిక అంశాలను పట్టించుకోవడం లేదు. రాజధాని అమరావతికి ఇంత వరకు ప్రత్యేకంగా పోస్టల్ శాఖలో పిన్ కోడ్ లేదు. టెలికం శాఖకు సంబంధించి ఎస్‌టిడి, ఐఎస్‌డి కోడ్ లేదు. ఇప్పటివరకు మంగళగిరి, గుంటూరుకు చెందిన ఎస్‌టిడి కోడ్‌లు 08645, 0863 కొనసాగుతున్నాయి. వెలగపూడిలోని సచివాలయం, సిఎం కార్యాలయం, మంత్రులు కార్యాలయాల్లో ఈ రెండు కోడ్‌లతోనే ల్యాండ్‌ఫోన్లు కొనసాగుతున్నాయి. ప్రత్యేక పిన్‌కోడ్ కేటాయింపుపై ప్రభుత్వం శ్రద్ధ కనబర్చడం లేదు.

రాజధాని ప్రాంతంలో వివిధ పేర్లతో నగరాలు నిర్మిస్తున్నట్టు మాస్టర్ ప్రణాళికలో పేర్కొన్నా రాజధాని ప్రాంతం ఇప్పటికి 29 గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉంది. దీనిని పట్టణ ప్రాంతంగా, నగరపాలక సంస్థగా మార్చడానికి ప్రయత్నం చేయలేదు. గతప్రభుత్వం అమరావతి కార్పొరేషన్ చేయాలన్న ప్రతిపాదనలను అప్పట్లో టిడిపి వ్యతిరేకించింది. 2014-19 మధ్యకాలంలో పలుమార్లు సమీక్షలు చేసిన సిఎం చంద్రబాబు రాజధాని ప్రాంతం పల్లో...పట్టణమో అర్థం కావడం లేదని వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ రాజధాని నగరాన్ని నగరపాలక సంస్థగా మార్చితే కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులు వచ్చే అవకాశం ఉంది. కానీ ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవడం వల్ల ఆరేళ్లుగా ఈ ప్రాంతంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకుండా పోయాయి. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరిలో ఎన్నికలు లేక 15వ ఆర్థిక సంఘం నిధులకు కూడా ఈ ప్రాంతం నోచుకోలేదు. దీంతో స్థానికంగా మౌలిక సదుపాయాలకు రాజధాని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు

సత్తెనపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి సత్తెనపల్లి, సత్తెనపల్లి రూరల్

కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మే డే అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మేడే సందర్భంగా గురువారం సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి సెంటర్ పోలేరమ్మ గుడి వద్ద భవన కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మే డే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని, కూటమి పాలనలో కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే చంద్రన్న బీమా పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ పథకాన్ని పునరుద్ధరించాలని ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని కోరతామని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు తమకు స్థలాలు కావాలని అడిగారని, అయితే ఎక్కడ అనువైన స్థలం ఉన్నాయో పరిశీలన చేసి ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన మేడే ప్రత్యేక అనుబంధాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో అమలవుతున్న సంక్షేమ పథకాలు గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో ద్వారా రద్దు చేసిందని, ఆ మెమోను రద్దు చేసి సంక్షేమ బోర్డులోని పథకాలను పునరుద్ధరించాలని కోరారు. పల్నాడు జిల్లాలో భవనిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైములకు సంబంధించి రూ.ఆరువేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి కార్మికుల అకౌంట్లో జమ చేయించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం సత్తెనపల్లి పట్టణంలోని 18వార్డులో వికలాంగులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లు పంపిణీ చేశారు. రెంటపాళ్ల గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టకు హాజరయ్యారు. కార్యక్రమాల్లో టిడిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ వై.రామస్వామి, టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, నాయకులు ఎం.రామచంద్రరావు, ఎం.భాస్కర్, డి.నాగేశ్వరరావు, కార్మికులు మహేశ్వరరావు, ఆదినారాయణ, టిడిపి నాయకులు చౌట శ్రీనివాసరావు, పి.వెంకట కోటయ్య, కె.వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి నీరుకొండ కృష్ణ, విలేకర్లు ఎం.వెంకటేశ్వరరావు, ఎ.నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

కార్మిక, కర్షక, పీడిత ప్రజల తరుపున పోరాడే పత్రిక ప్రజాశక్తి అని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు అన్నారు. ప్రజాశక్తి ప్రచురించిన మేడే ప్రత్యేక అనుబంధాన్ని కమిషనర్ తన కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. హక్కుల కోసం కార్మికులు ఎన్నోపోరాటాలు, త్యాగాలు చేశారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు జరుపుకునే పెద్ద పండుగ మేడే అని శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు పనిచేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలలి, పని ప్రదేశాల్లో ప్రభుత్వం అందిస్తున్న రక్షణ పరికరాలను కార్మికులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకర్లు యు.రమేష్, యు.ఎ.ప్రసాద్, పి.సతీష్‌బాబు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కార్మికులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో మేడే శుభాకాంక్షలు తెలిపారు.

వినుకొండ వేడుకల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టిఎన్‌టియుసి కార్యాలయంలో మేడే నిర్వహించగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్, వైద్య సదుపాయాలు అనేక సమస్యలను అధికమించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కె.నాగశ్రీను రాయల్ పాల్గొన్నారు.

హక్కుల కోసం మేడే స్ఫూర్తితో పోరాటం

కుంచనపల్లిలో..

తాడేపల్లిలో..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిఘటించేందుకు ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ప్రజలు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జెండాను ఆదిలక్ష్మి, పేరంటాలమ్మ గుడి దగ్గర జెండాను ఉల్లంగుల శివయ్య, సుందరయ్య కాలనీలో జెండాను ఎన్.శివాజీ, తక్కెళ్లపాడులోని పంచాయతీ కార్యాలయం వద్ద బోసు శేషగిరిరావు, అవతవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద డి.బాబు, శంకర కంటి ఆసుపత్రి వద్ద జెండాను కె.గోపి ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో రాజా రమేష్, బి.బాబురావు, బి.సాంబయ్య, యు.శివయ్య, ఎస్. నీలాంబరం, అన్నమ్మ, సురేష్, కె.ఏడుకొండలు, షేక్ ఇస్మాయిల్, డి.వెంకటరామిరెడ్డి, బి.దేవరాజు, దేవసహాయం, దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి, తాడేపల్లి రూరల్ : సోషలిజం సాధించటం ద్వారానే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు వనకూడదాయని, కార్మికుల శ్రమక తగ్గ ఫలితం దక్కుతుందని, దాని సాధనకు అందరూ కృషి చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్, కుంచనపల్లి గ్రామం, నటరాజ కళామందిరం వద్ద మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మేడే విశిష్టతను, 8 గంటల పని విధానాన్ని, కార్మిక వర్గం సాధించిన విజయాలను వివరించారు, దేశానికి పెను ప్రమాదంగా బిజెపి తయారైందని, కార్మికులు సాధించుకున్న హక్కులను ఆ పార్టీ నేతృత్వంలోనే కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. ఇదిలా ఉండగా తాడేపల్లి పట్టణంలోని పలుచోట్ల సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించగా నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.సుబ్బారెడ్డి, డి.విజయభాస్కర్‌రెడ్డి, కె.మేరీ, బాబురావు, డి.విజయ్‌బాబు, డి.కోదండరామయ్య, వై.బర్నబాస్, ఐ.ఇసాక్, జి.శ్రీనివాసరావు, కొండ, లీలమ్మ, ఎస్.వెంకటరావు, కె.గెడ్డన్న, జగన్, ఎన్.నాగేశ్వరరావు, ఎస్.గిరిజ, ఎస్కే బాషా, బి.రామారావు, ఎల్.సత్య, చిట్టిబాబు, బి.విజయ, భుజంగరావు, నాని, బి.శేఖర్, రామచంద్రరావు, బి.సుబ్బారావు, బి.గోపాల్‌రెడ్డి, వి.దుర్గారావు, శౌరీబర్తులోమ్, బి.యేసయ్యా, ప్రభాకర్‌రావు, మల్లేశ్వరి, ఇ.నరసింహారావు, డి.చిన్నదు ర్గారావు, వి.వెంకన్న, లక్ష్మి, రేణుక పాల్గొన్నారు. కుంచన పల్లిలోని సిఐటియు నాయకులు నల్లపు కిషోర్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెండాను ఎం.డేవిడ్ ఆవిష్కరించగా నేతాజి మాట్లాడారు. మొట్టమొదటిగా కార్మిక వర్గం రష్యాలో కమ్యూనిస్టు పరిపాలన తెచ్చారని అన్నారు. కార్మికులకు చట్టబద్ధంగా 8 గంటల పనిదినం రష్యాలోనే అమలు ప్రారంభమైందని చెప్పారు. దేశంలో కార్మికుల హక్కులను హరిస్తున్న బిజెపి మరోవైపు ప్రభుత్వ రంగాలను, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసి, నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. అనంతరం గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద మే డే సందర్భంగా సిపిఎం పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు అమ్మిశెట్టి రంగారావు ఆవిష్కరించగా మండల కార్యదర్శి పి.కృష్ణ మాట్లాడారు. వివిధ సంఘాల నాయకులు జె.శివశంకరరావు, కె.వెంకటేశ్వరరావు, డి.వెంకటరెడ్డి, కె.శ్రీనివాసరావు, చుక్క మస్తాన్, చొక్కా మరియదాసు, ఆశా వర్కర్లు కె.శ్యామల, కె.భారతి, లక్ష్మి, ఎ.సుబ్బారావు, బి.మోహన్రావు, ఎ.ఆదియ, ఎస్.శ్రీనివాసరావు, పి.వెంకటరత్నం మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

దావా సమను
(C.P.C. Order 5 Rule 1 & 5)
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 22/2022

గురిజాల తిరుమలరావు ..... వాది
వర్సెస్
1.కొత్తమాను శేషగిరిరావు
(చనిపోయినందున వారసులు)
2. కొత్తమాను తిరుపతమ్మ .... ప్రతివాదులు
టు,
కొత్తమాను తిరుపతమ్మ, భర్త: రామలింగం,
వయసు: 80 సం॥, గృహిణి, హిందూ, వ్యాపారం,
నివాసం: డోర్ నెం: 4-5-49, గోపిరెడ్డి బజారు,
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక,
సత్తెనపల్లి పట్టణం, గుంటూరు జిల్లా.

పైనెంబరు దావాలోని, దావా పరిహారం నిమిత్తం అనగా దావాలోని 1వ ప్రతివాది అయిన కొత్తమాను శేషగిరిరావు, వాది వద్ద 10-01-2020వ తేదీన తన వ్యాపార నిమిత్తం రూ. 30,00,000-00లు (అక్షరాల ముప్పై లక్షలు) నగదు తీసుకొని బాకీపడ్డ వాది పేర ప్రామిసరీ నోటు వ్రాసిఇచ్చియున్నాడు. బాకీ తీర్చనందున వాది పై కోర్టులో, పైనెంబరున సదరు కొత్తమాను శేషగిరిరావు పైన దావాను దాఖలు చేసి యున్నాడు. దావా మధ్య కాలంలో సదరు కొత్తమాను శేషగిరిరావు చని పోయినాడు. ఆయన తల్లి అయిన నీవు ఏకైక వారసురాలు అయినందున నిన్ను 2వ ప్రతివాదిగా దావాలో చేర్చడమైనది. ఇందు విషయమై నీకు పలు మార్లు దావా సమను పంపగా అవి నీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 09-05-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

కె.వి.అంబేద్కర్
వాది తరపు అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా,
సెల్: 9949534756.

శ్రమకు తగిన గౌరవం ఇవ్వండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శ్రమకు గౌరవం ఇవ్వడం మన ప్రగతికి పునాది వేయడమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో కార్మిక దినోత్సవ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని ఆటోనగర్ కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. టిడిపి నాయకులు జాగర్లమూడి శ్రీనివాస్, కోటా పిచ్చిరెడ్డి, మహాకాళి నరసింహారావు, రాఘవేంద్ర,జానీ, శీను నాయక్, హుస్సేన్, రబ్బాని, అన్వర్, కొడకల్లా సత్యం, మరియు వివిధ ఆటో స్టాండ్ కార్మికుల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

ప్రజాశక్తి తెనాలి

వేరువేరు ఘటనలలో ఇరువురు వ్యక్తులు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం మండలంలోని అంగలకుదురు గ్రామానికి చెందిన ఎం. కోటేశ్వరరావు(45) కూలి పనులకు వెళుతుంటాడు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం రాత్రి ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అర్ధరాత్రి గమనించిన కుటుంబసభ్యులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మతుడి భార్య పార్వతి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ కె. ఆనంద్ తెలిపారు. అలాగే పట్టణ పాత ఆర్టీసీ డిపో ఏరియాకు చెందిన ఆటో డ్రైవర్ తరణి సాయికుమార్(26) ఒక్కడే అద్దె ఇంట్లో నివసిస్తుంటాడు. మద్యానికి బానిసయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు, మత్తుకు బానిసవడంతో గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అతని సోదరుడికి సమాచారమివ్వడంతో ఆయన వన్‌టౌన్ పోలీసులకు తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళ్లాల్లో మిర్చి చోరీ

ప్రజాశక్తి -మేడికొండూరు : మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో వెలనాటి శ్రీనివాసరావు రైతు తమ పొలంలో సుమారు 40 క్వింటాళ్ల మిరప పంటను కోసి కల్లాలలో ఆరబోసి ఎండబెట్టారు. ఎండిన మిర్చిని టిక్కీలలో నింపేందుకు ఒక రాసిగా చేశారు. బుధవారం రాత్రి ఎండు మిరప రాశిలోని సుమారు 15 క్వింటాళ్ల కాయలు చోరీ జరిగినట్లు తెలిపారు. మిర్చి దొంగతనంపై మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రైతు శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి మిర్చి దొంగలను నియంత్రించాలని కోరుతున్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి

వివాహేతర సంబంధానికి అడ్డుగా వస్తున్నాడని ప్రియునితో పథకం ప్రకారం భర్తను భార్యే హత్య చేయించింది. త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం జగ్గడిగుంటపాలెంకు చెందిన గండికోట వెంకట మణి పధ్విరాజ్ (27) ఆటో డ్రైవర్. గత నెల 27 రాత్రి మల్లెపాడు యాలగుంట చెరువులో హత్యకు గురయ్యాడు. మృతుని తండ్రి అంకమ్మరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం బొల్లాపల్లికి చెందిన గోవిందు కోటేశ్వరరావు అలియాస్ కత్తి, జగ్గడిగుంటపాలెం కు చెందిన గండికోట వెంకటలక్ష్మి అలియాస్ బుజ్జి, వెంగళాయపాలెంకు చెందిన గోవిందు ఉదయ కిరణ్, కూరపాటి శ్రీనివాసరావు (15) ను అరెస్టు చేశారు. వెంకట మణి పధ్విరాజ్ కు ఐదేళ్ల క్రితం వెంకటలక్ష్మితో వివాహమైంది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. గతంలో వెంకట మణి పధ్విరాజ్ తాపీ పని నిమిత్తం బెంగళూరుకు వెళ్లిన సమయంలో అక్కడ బొల్లాపల్లి కి చెందిన గోవిందు కోటేశ్వరరావు తో వెంకటలక్ష్మికి వివాహేతర సంబంధం ఏర్పడింది. అప్పటినుంచి తరచుగా వారు ఫోనులో మాట్లాడుకునేవారు. క్రమంగా వెంకటలక్ష్మితో అక్రమ సంబంధం ఉందని గమనించిన మణి పధ్విరాజ్ భార్యను నిలదీశాడు. దీంతో అతనిని అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం గత నెల 27న కోటేశ్వరరావును తెనాలి పిలిపించింది. కోటేశ్వరరావు, ఉదయ్ కిరణ్, శ్రీనివాసరావు ముగ్గురు కలిసి మణి పధ్విరాజ్ కు మద్యం సేవించేందుకని ఫోన్ చేశారు. అతని ఆటోలోనే ముగ్గురు బయలుదేరి మల్లెపాడు ఘటనా స్థలానికి చేరుకుని మద్యం సేవించారు. అనంతరం మణి పధ్విరాజ్ పై కత్తితో, రాళ్లతో దాడి చేసి హతమార్చి, పరారయ్యారు. మరుసటి రోజు ఉదయం మృతదేహాన్ని గుర్తించిన అంకమ్మరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నిందితులను అరెస్టు చేయడంలో కానిస్టేబుల్స్ మురళి, బాబురావు, జయకర్ సహకరించినట్లు సిఐ వెల్లడించారు. హత్య కేసును త్వరితగతిన చేదించినందుకు డిఎస్పి బి జనార్ధన రావు, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తమను అభినందించినట్లు సీఐ తెలిపారు.

దావా సమను

(C.P.C. Order 5 Rule 1 & 5)

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 22/2022

గురిజాల తిరుమలరావు ..... వాది

వర్సెస్

1.కొత్తమాను శేషగిరిరావు
(చనిపోయినందున వారసులు)
2. కొత్తమాను తిరుపతమ్మ .... ప్రతివాదులు

టు,
కొత్తమాను తిరుపతమ్మ, భర్త: రామలింగం,
వయసు: 80 సం॥, గృహిణి, హిందూ, వ్యాపారం,
నివాసం: డోర్ నెం: 4-5-49, గోపిరెడ్డి బజారు,
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక,
సత్తెనపల్లి పట్టణం, గుంటూరు జిల్లా.

పైనెంబరు దావాలోని, దావా పరిహారం నిమిత్తం అనగా దావాలోని 1వ ప్రతివాది అయిన కొత్తమాను శేషగిరిరావు, వాది వద్ద 10-01-2020వ తేదీన తన వ్యాపార నిమిత్తం రూ. 30,00,000-00లు (అక్షరాల ముప్పై లక్షలు) నగదు తీసుకొని బాకీపడ్డ వాది పేర ప్రామిసరీ నోటు వ్రాసిఇచ్చియున్నాడు. బాకీ తీర్చనందున వాది పై కోర్టులో, పైనెంబరున సదరు కొత్తమాను శేషగిరిరావు పైన దావాను దాఖలు చేసి యున్నాడు. దావా మధ్య కాలంలో సదరు కొత్తమాను శేషగిరిరావు చని పోయినాడు. ఆయన తల్లి అయిన నీవు ఏకైక వారసురాలు అయినందున నిన్ను 2వ ప్రతివాదిగా దావాలో చేర్చడమైనది. ఇందు విషయమై నీకు పలు మార్లు దావా సమను పంపగా అవి నీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 09-05-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

కె.వి.అంబేద్కర్
వాది తరపు అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా,
సెల్: 9949534756.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 28 /2018

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant

AND

Vadlamudi Uma Devi **& Others** ...Opponents

Notice to Opponents 1 TO 5

1.Vadlamudi Uma Devi,W/o Vadla mudi Hari Krishna,Aged about 35 yrs,D.No 19-224, 2nd Ward Near Bramham gari temple, Bitra vari street, CHILAKALURI PET, Guntur(dt). (Opponent-1)
2.Vadlamudi Hari Krishna,S/o Koteswara Rao,Aged about 38yrs D.No.19-224,2nd Ward Near Bramham gari temple, Bitra vari street, CHILAKALURIPET, Guntur (dt). (Opponent-2)
3.Kagithala Jhon, S/o Sundara Rao,Aged about 52 yrs, D.No 12-436, Sinivas colony 1st lane, CHILAKA LURIPET, Guntur(dt). (Opponent-3)
4.Vadlamudi Naga Malleswara Rao,S/o Kumara Swamy,Aged about 53 yrs D.no 4-7-66, 13th Ward S.N.P colony, Bapatla, Guntur(dt). (Opponent-4) 5.Mallela Rama Rao S/o Venkateswara Rao,Aged about 38yrs, D.no 8-38/21, Chinchala donka, Piduguralla, Guntur(dt). (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-05-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasarao pet Palnadu District.On **24-05-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:24-05-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 94 /2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant

And

Gurram Ramana **& Others** ....Opponents

Notice to Opponents 1 TO 4

1.Gurram Ramana, W/o.Ramaiah, Aged about 62 years, R/O. D.No: 5-14/2, Muncipal Quaters, Chilakaluripet, Guntur Dist. (Opponent-1)
2.Tangirala Bhulakshmi, W/o. Venkata Reddy, Aged about 33 Years, R/O. D.No; 5-16/2, Municipal Quaters, Chilakaluripet, Guntur Dist. (Opponent-2)
3.Shaik Mahaboob jani S/o. Baji, Aged about 27 years, R/O. D.No: Kapil Chits (Kosta) Pvt. Ltd. Chilakaluripet, Guntur Dist. (Opponent-3)
4.Kota Naga Raju, S/o. Moshe, Aged about 36 Years, R/O. D.No: Kapil Chits (Kosta) Pvt. Ltd. Chilakaluripet, Guntur Dist. (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-05-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On **24-05-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:24-05-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P. No. 22/2025

Between :
The Capital Multipurpose Mutually Aided Co-operative Credit Society Ltd., Rep. by its Authorised person Annavarapu Pavan Kumar, Governorpet, Vijayawada, NTR District. .... Petitioner

AND

R1 : Bethapudi Raju, S/o Koteswara Rao, D.No. 7-52, Bapuji Nagar, Bethapudi Village, Mangalagiri Mandal, Guntur Dist-Pin-522503.
R2 : Bethapudi Amarnadh, S/o Raju, D.No.7-52, Bapuji Nagar, Bethapudi Village, Mangalagiri Mandal, Guntur Dist-Pin-522503.
R3 : Bethapudi Jayamma, W/o Raju, D.No.7-52, Bapuji Nagar, Bethapudi Village, Mangalagiri Mandal, Guntur Dist-Pin-522503.
R4 : Bethapudi Rajesh, S/o Koteswara Rao, D.No.7-45, Bapuji Nagar, Nidamarru Village, Mangalagiri Mandal, Guntur Dist-Pin-522503. .... Respondents

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 14-5-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 14-5-2025

M.Parameswara Rao, B.Com, LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520004.
Cell : 9390606066 .

Notice
IN THE COURT OF THE II ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
A.S No:219/2024

Between:
Kothwal Mohammad Ismail (Died)
& Others □.. Appellants

And

Deerangula Narasimha Rao...Respondent

To,
Deerangula Narasimha Rao, S/o. China Kondaiah, R/o D. No.7-6-848/193/B, 12th Line, Sivanagaraja Colony, Opp. to Vinayaka Temple and Opp.to Anjaneya Colony,Guntur Town, Guntur.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టన్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:07-05-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపు కోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 07-05-2025

నల్లక వెంకట వేణు,
అప్పీలెంట్లు తరపు అడ్వకేట్,
8/1 అరండల్ పేట, గుంటూరు.

దావాసమన్లు

IN THE COURT OF THE HON□BLE II ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1020/ 2020

Between:
State Bank Of India, RACPC, Guntur,Rep.by it□s Manager-Recovery. ...Plaintiff

And

Bathula Rama Devi□.. Defendant

To.
Bathula Rama Devi ,W/o.Ranga Rao,R/o.House No.15-14-82/2/C, 2nd Lane, Gandhi Nagar RTC Colony Back side, Guntur, Guntur .

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:15-05-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:15-05-2025

దేశిరాజు వెంకట సాయి నాథ్,
వాది తరపు అడ్వకేట్,
5వలైను అరండల్ పేట, గుంటూరు.

Notice
IN THE COURT OF THE I ADDL.DIST.JUDGE:: GUNTUR
I.A.No.151/2023 in O.S.No.148/2018

Between:
Tadikonda Ajay Prakash .... Petitioner/Plaintiff

And

Tadikonda Srinivasa Madan Kishore and Others. ... Respondents/Defendants

To,
R-3: Tadikonda Venkata Amit Prakash, S/o. Rama Kishore,R/o.Dr 13-3-19/1, Gunturuvari Thota, Main Road, Guntur-522 001,
R-4: Nandipati Burraiah,S/o. Venkata Subbaiah, New R/o. Door No. 2-14-96/2,3rd Lane, Syamala Nagar, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.151/2023 పిటీషనులో **3 & 4** రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.09-05-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

వాయిదాతేది:09-05-2025

చింతలపాటి వేంకట రామయ్య,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
2/10 బ్రాడీపేట,గుంటూరు.

Notice
IN THE COURT OF THE HON'BLE PRL.DIST.JUDGE:: GUNTUR
Crl.M.P.No.646/2023 in Crl.APPEAL No. /2023

Between:
Singamsetti Hema Latha ... Petitioner

And

Singamsetti Madhu Sudhana Rao and Another. .... Respondents

To,
R-2: Vejendla Kamala Padmaja, W/o Jeevan Murthy Srinivasarao, R/o. 7th Line, Sampath Nagar, Guntur Town.

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించిననూ, మీకు నోటిసులు ముట్టనందున, శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు ఇచ్చి ది.28-05-2025 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:28-05-2025

వి.బి.సుమంత్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
నారాకోడూరు, చేబ్రోలు మండలం,
గుంటూరు జిల్లా,
సెల్: 94402 66919

ఎర్రజెండా రెపరెపలు.. కార్మిక నినాదాలు..

పల్నాడు జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్సవాలు - హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు - కార్మిక గీతాలతో సాంస్కృతిక సంబరాలు

విజయపురిసౌత్

సత్తెనపల్లి

వినుకొండ

పిడుగురాళ్ల

చిలకలూరిపేట

ఈపూరు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

బానిసత్వ బతుకుల నుండి తమని తాము విముక్తి చేసుకోవడం కోసం, వెట్టి చాకిరీ చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడిన కార్మికులు వర్గం చివరకు ప్రాణాలనూ అర్పించి హక్కులు సాధించుకుందని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ చెప్పారు. అయితే ఆ హక్కులను, 8 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని పాలకులు కుట్రలు పన్నుతున్నారని, వాటిని కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గురువారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండాలను ఆవిష్కరించారు. సిఐటిటియు, సిపిఎం ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించిన కార్మికులు, నాయకులు హక్కుల పరిక్షణకు ప్రతినబూనారు. ఇందులో భాగంగా **మాచర్ల** పట్టణం సిఐటియు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం సెంటర్, కెసిపి కాలనీ సెంటర్, అంబేద్కర్ సెంటర్‌లో జెండాలను ఆవిష్కరించగా ఆంజనేయులు నాయక్ మాట్లాడారు. బి.మహేష్, వై.సురేష్, ఎన్.వెంకటరత్నం, వి.వెంకట్రావు, బి.మహేష్, కె.రమణ, విజయ్, సుధాకర్, సురేష్, రాజు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు కార్యాలయంలో సభ నిర్వహించగా ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును, అవి అమలు చేస్తున్న విధానాలను వివరించారు. కార్మికులు సంఘటితమై పోరాడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. **విజయపురిసౌత్**‌లోని లాంచి స్టేషన్ వద్ద తాళ్లపల్లి, భైరవునిపాడులో జెండాలను ఆంజనేయులు నాయక్ ఎగురవేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన **నరసరావుపేట** పట్టణంలోని పలుచోట్ల ఎర్ర జెండాను ఎగురవేశారు. సిఐటియు మండల కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, ఇతర చోట్ల ఉషారాణి, ఎ.సౌరీ, పి.యేసు, టి.రాంబాబు, రామారావు, కోటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, మస్తాన్‌రావు, బ్రహ్మయ్య తదితరులు జెండాను ఎగురవేశారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మిక సంక్షేమ పథకాలపై, కార్మిక చట్టాలపై సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా 2వ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.గాయత్రి మాట్లాడుతూ వివిధ చట్టాలపై వివరించారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు డి.శివకుమారి, సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, ప్యానల్ న్యాయవాదులు శ్రీరామినేని ప్రసాద్, పారా లీగల్ వాలంటీర్లు, కార్మిక శాఖ సహాయ కమిషనర్, మున్సిపల్ అధికారులు, మొదటి పట్టణ పోలీసులు, కార్మిక సంఘ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. అశ్వకుల్లా ఖాన్ కాలనీలో జెండాను ఆవిష్కరించగా పిడిఎం నాయకులు ఎన్.రామారావు మాట్లాడారు. వి.కోటా నాయక్, బి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు, మస్తాన్వలి, జి.రామకృష్ణ పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద జెండాను పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, నాయకులు టి.వెంకటేశ్వర్లు, కె.రవి, సుభాని, హరిబాబు, శ్రీనివాసరావు, అకీబ్ పాషా, కె.రవి, నాగరాజు, వాలిఖాన్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ విభాగంలో సంఘటిత రంగ, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు, సామాజిక న్యాయం, మహిళా సాధికారికత, సమైక్యత, సమానత్వం, దేశభక్తి, అభ్యుదయ భావాలు కలిగిన కళారూపాలను ప్రదర్శించారు. కార్మికులతో కూడలి ఉన్న వివిధ వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. **సత్తెనపల్లి** పట్టణంలోని పలుచోట్ల జెండాలను ఎగువేయగా కార్మిక నినాదాలు హోరెత్తాయి. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడారు. 19వ వార్డు సుందరయ్య కాలనీలో జెండాను కె.శంకర్రావు ఆవిష్కరించారు. ఎ.వీరబ్రహ్మం, జి.సుసులోవ్, పి.ప్రభాకర్, బి.నాగేశ్వరరావు, ఎం.రాజారావు పాల్గొన్నారు. పలుచోట్ల జెండావిష్కరణలో ఎం.జగన్నాథరావు, ఎం.యోగయ్య, ఎ.రామయ్య, ఎ.జయరామయ్య, ఎం.తాతారావు, ఎం.స్వరాజ్యం, ఎ.కుమారి, ఎం.సైదమ్మలు, ఎస్.వెంకటేశ్వరరావు, ఎం.హరిపోతురాజు, బి.భాస్కరరావు, షేక్ జాన్, బి.పానకాలు, కె.శివదుర్గారావు, జి.శ్రీను, జి.ఏసురత్నం, వి.శ్రీనివాసరావు, కె.రమాదేవి, డి.పుల్లారావు, ఆంజనేయులు, డి.వెంకటేశ్వర్లు, కె.సుధా, ఎ.వెంకటనారాయణ, కె.చంద్రశేఖరరావు, వై.శ్రీనివాసరావు, దావూద్ ఖాన్ లోక నాయక్, డి.ఉమామహేశ్వరరావు, డి.చిన్నయేసు, మహమ్మద్ అలీ, హుస్సేన్, టి.సదానందరావు, జి.రజిని, గి.మస్తాన్‌రావు, ఎ.శౌరీలు, జె.స్పందన, సాయిబా, సైదులు, వి.రామారావు వెంకట నర్సు, చంద్రకళ, జోసెఫ్, సైదేశ్వరరావు, ఆర్.పురుషోత్తం, కె.శ్రీనివాసరావు, సత్యవతి, వెంకయ్య, డి.కొండ, టి.వెంకటేష్, జానీబాష, చంద్ర, షేక్ బాషా, మస్తాన్వలి, మల్లికార్జునరావు, ప్రభుదాస్, డేవిడ్, రమేష్, బద్రి, కుమార్, రమణ పాల్గొన్నారు. సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ల, ఫణిదం, గుడిపూడి, నందిగామ, కందులవారిపాలెం, భీమవరం గ్రామాల్లో జెండాలను సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ ఆవిష్కరించారు. ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడారు. ఆర్.పూర్ణచంద్రరావు, ఎం.నరసింహారావు, జె.భగత్, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.వేణు, రవి, వి.తులసీరామ్, హుస్సేన్నా, బి.రామారావు, ఎం.శివరావు, అనూష, డి.నాగేశ్వరరావు, షేక్ వీరబ్రహ్మం, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. **చిలకలూరిపేట** పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద జెండాను ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, సిఐటియు కార్యాలయంలో ఎస్.బాబు జెండాలను ఆవిష్కరించారు. పట్టణంలోని పలుచోట్ల జెండాల ఆవిష్కరణలో వివిధ సంఘాల నాయకులు ఫణీంద్ర కుమార్, సుభాని, బి.కోటనాయక్, కరిముల్లా, కె.నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, సిహెచ్ రాజేష్, జె.రాజశేఖర్, ప్రసాద్, శేఖర్, మనోహర్ నాయక్, రాజశేఖర్, వేణు పాల్గొన్నారు. నాదెండ్ల ఆటో పాయింట్ వద్ద ఆటో కార్మికుల ఆధ్వర్యంలో 400 మందికి భోజనం ఏర్పాటు చేయగా ఈస్ట్ క్రిస్టియన్ పల్లెలో సుందరయ్య స్తూపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన క్రోసూరులో జెండాను సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. హనుమంతరావు, ప్రకాష్‌రావు, నర్సింహారెడ్డి, రామకృష్ణ, శివపార్వతి, విజయమ్మ, రజిని, యేసయ్య, మల్లికార్జునరావు, మురళి పాల్గొన్నారు. **పిడుగురాళ్ల** పట్టణంలోని పిల్లుట్ల రోడ్డు నందు ఆటో పాయింట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బహిరంగ సభకు సిహెచ్.ముక్కంటి అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ మేడే నేపథ్యాన్ని వివరించారు. పట్టణంలోని పలుచోట్ల జెండాలను డి.శాంతమణి, జయరాజు, ఎం.ప్రతాపు, ఎస్.వెంకటకృష్ణ, వి.సాంబయ్య, కె.పుల్లయ్య ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, నాయకులు బి.వెంకటేశ్వర్లు, రామారావు, రామకృష్ణ, యాకోబు, తిరుపతిరావు, ఎర్ర అబ్బాయి, కష్ణ ,అంగిడి వెంకటేశ్వర్లు, లక్ష్మి, మరియమ్మ జయశ్రీ, శాంతికుమారి పాల్గొన్నారు. **రొంపిచర్లలో** జెండాను సిపిఎం నాయకులు ఎ.ఫణీంద్ర ఆవిష్కరించారు. ఎస్.వెంకటేశ్వరరాజు మాట్లాడారు. పి.రామిరెడ్డి వెంకటప్పారెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు. **వినుకొండ** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో బస్టాండ్ అవుట్ గేట్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన ఆటో పాయింటును సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు ప్రారంభించారు. తొలుత ఆటో డ్రైవర్లు పట్టణమంతా ర్యాలీ చేశారు. పట్టణంలోని పలుచోట్ల జెండాలను ఆవిష్కరించగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, తిరుమల లక్ష్మి, కె.శివరామకృష్ణ, ఎం.రామకష్ణ, ఎస్‌కె.రంజాన్‌బి, భాస్కర్, కరిముల్లా, నవీన్ కుమార్, వెంకటప్పయ్య, నాసర్ బి పాల్గొన్నారు. **అమరావతి**లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల ఎర్రజెండాలు ప్రదర్శనతో పతాకాల్ని ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. జి.సతీష్, వెంకటేశ్వర్లు, టి.కృష్ణ, రఫీ, సుబ్రహ్మణ్యం, రాజు, యేషయ్య, మోహిదీన్‌వలి, వెంకటేశ్వరరాజు, మురహరి, నాగరాజు, పాములు, టి.సూరిబాబు, టి.సుబ్బారావు పాల్గొన్నారు. **ఈపూరు**లో సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఎం.దేవసహాయం, ఎం.రత్నకుమారి, ఎస్.కోటిరెడ్డి పాల్గొన్నారు. **కారంపూడి** శివారులోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. **యడ్లపాడు**లో ఎర్ర జెండాను సిపిఎం, సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ప్రదర్శన చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కె.వెంకట్రావు మాట్లాడారు. పిఆర్ విజ్ఞాన కేంద్రం వద్ద సిపిఎం జెండాను ఎం.సాంబశివరావు, మండల కార్యాలయం వద్ద జెండాను ఆర్.వీరాంజనేయులు ఎగురవేశారు. పి.సుబ్బారావు, జె.శంకరరావు, కో.రోశయ్య, బి.పీటర్, ఇ.శ్రీనివాస్ పాల్గొన్నారు. **ముప్పాళ్ళ**, మాదల, నార్నెపాడు గ్రామాల్లో జెండాను సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ ఆవిష్కరించారు. కె.సాంబశివరావు, టి.అమరలింగేశ్వరరావు, పి.సైదాఖాన్, జి.జాలయ్య, ఎన్.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, కె.ప్రభాకర్, వై.సుబ్బారావు, శ్రీను, చిన్నరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, అప్పారావు, పెద్దిరెడ్డి, ముసలయ్య పాల్గొన్నారు. **అచ్చంపేట** మండల పరిధిలోని చెరుకుంపాలెంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి కె.గోపికృష్ణరెడ్డి అధ్యక్షతన జెండాను వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్.వెంకటేశ్వర్లు, సిహెచ్.పెద్ద సుబ్బారావు ఆదినారాయణ పాల్గొన్నారు. **దుర్గి** చెక్‌పోస్టు వద్ద పంచాయతీ కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు, భవన కార్మికుల, మేడే వేడుకలు నిర్వహించారు. జెండాను బి.మహేష్ ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. జె.బాబు, సుబ్బయ్య, జె.దుర్గారావు, షేక్ వలి, సిహెచ్ అమరేశ్వరరావు, కె.శివయ్య, కె.గిరి పాల్గొన్నారు.. **పెదకూరపాడు** మండలంలోని కన్నెగండ్ల, లగడపాడు, పెదకూరపాడులో సిఐటియు జెండాలను నాయకులు కె.నరసింహారావు ఎగురవేశారు. మస్తాన్రావు, దావీదు, రామకృష్ణ, కాసిం, కన్నెగండ్ల మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ముప్పాళ్ల

దుర్గి

అమరావతి

యడ్లపాడు

రొంపిచర్ల

అచ్చంపేట

నరసరావుపేట

కారంపూడి

వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు

చేబ్రోలులో

దుగ్గిరాలలో

కాకుమానులో

కొల్లిపరలో

మేడికొండూరులో

కాజలో

చినకాకానిలో

ఆత్మకూరులో

ఎర్రబాలెంలో

నిడమర్రులో

పొన్నూరులో

ఫిరంగిపురంలో

ప్రజాశక్తి - మంగళగిరి

మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరి పట్టణంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 27 సెంటర్లో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, ఎస్ ఎస్ చంగయ్య, జె వి రాఘవులు, తదితరులు జెండాలను ఆవిష్కరిం చారు. బైక్ ర్యాలీ సిపిఎం కార్యాలయం నుండి ప్రారంభమై గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా ఎయిమ్స్ గేటు వరకు, అక్కడనుండి వివిధ ప్రాంతాల్లో జెండాలను ఆవిష్కరిస్తూ మెయిన్ బజార్ మీదగా పూల మార్కెట్ సెంటర్ కు చేరుకుంది. పూల మార్కెట్ సెంటర్ లో సిఐటియు పట్టణ అధ్యక్షులు వై కమలాకర్ అధ్యక్షతన సభలో పాశం రామావు ప్రసంగించారు. పెదకాకాని మండలం నంబూరులో మేడే కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాయకులు ఎం శ్రీనివాసరావు, ఎ వెంకటరెడ్డి, జొన్నల అప్పిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : కాజలో జెండా ఆవిష్కరణ, సభలో నాయకులు ఈదా బ్రహ్మారెడ్డి, తాడి పోయిన మధుసూధనరావు, కుమారి, సుశీల కోటేశ్వరి నిర్మల సుమ అప్పా రావు తదితరులు పాల్గొన్నారు. చినకాకానిలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 5 సెంటర్స్ లో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. కార్యక్రమ ంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, చిన్నకాకాని గ్రామ కార్యదర్శి జి. బాబు వరప్రసాద్, నాయకులు కాజ శివ శంకర్రావు ,టి .బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఆత్మకూరులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిమ్మగడ్డ రామ్మోహనరావునగర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, నాయకులు మునగాల శ్రీనివాసరావు జనార్ధనరావు, జి.కృష్ణ,కె. సుజాత, శర్మ తదితరులు పాల్గొన్నారు. ఎర్రబాలెంలో జెండా ఆవిష్కరణలో రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి ఆదిలక్ష్మి కే కోటేశ్వరి ఎం పార్వతి ఎన్ దివ్య ఎస్కే సుభాని రమాదేవి ఏడుకొండలు ప్రజా సంఘాల నాయకులు అత్తలూ రి వీర వెంకయ్య ఎస్ రామరాజు ఉయ్యాల ఆంథోని తది తరులు పాల్గొన్నారు. నిడమర్రు సిపిఎం కార్యాలయం వద్ద మేడే దినోత్సవం పురస్కరించుకొని గురువారం రాత్రి సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని కమిటీ నాయకులు ఎం భాగ్యరాజు, ప్రకాష్ రావు, కే నాగేశ్వరరావు, కె బుల్లబ్బాయి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : ఉండవల్లి, పెనుమాకలో మేడే కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉండవల్లి సిపిఎం రాజధాని డివిజన్ కార్యాలయం వద్ద , 15 సెంటర్లలో సిపిఎం, సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జన్మదిన సందర్భంగా ఉండవల్లి సుందరయ్య చౌక్ లో ఆయన ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం రవి, నాయకులు ఈమని రామారావు, టి బక్కిరెడ్డి, ఎస్ ఇమ్మానియేలు, పాల్గొన్నారు. మంగళగిరి ఏరియా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నులకపేట ఆటో యూనియన్ ఆఫీసర్ నుండి ఆటోలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సెంటర్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎంటి ఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలోని మసీదు సెంటర్ వద్ద, జాతీయ రహదారి వద్ద మేడే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జొన్నా శివశంకర్ సిఐటియు నాయకులు ఎస్‌కె పున్న, కె విష్ణు, తదితరులు పాల్గొన్నారు. గుండిమెడలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలను నాలుగు ప్రదేశాలలో నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి వెంకటరెడ్డి, గుడివాడ సామ్యవాదం నాగ పోగు విజయరాజు, ఆరుమళ్ళ నాగిరెడ్డి, కట్టె పోగు దావీదు, తురక సాంబయ్య, జి శివయ్య, ఎం రత్తయ్య, శ్రీపతిరావు, తదితరులు పాల్గొన్నారు. వడ్డేశ్వరంలో సిపిఎం ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ కె.వి పూర్ణచంద్ర విగ్రహం వద్ద మేడే నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె పాపాసాహేబ్, నల్లపు కిషోర్ బాబు, గుడిసె శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డేశ్వరం బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తుళ్లూరు : రాజధాని లోని తుళ్లూరు, మందడం, మల్కాపురం, వెంకటపాలెం గ్రామాలలో పతాకాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ సెంటర్ వద్ద సభలో ఎం రవి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు కుంభా ఆంజనేయులు, పేరం బాబురావు,ఎం భాగ్యరాజు, జొన్నకూటి నవీన్ ప్రకాష్, ఎర్రమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు, పొన్నూరు

కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులను కాలరాసే విధానాలను మే డే స్ఫూర్తితో తిప్పి కొట్టాల్సిన అవసరం నేటి కార్మిక వర్గం పై ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అన్నారు. పొన్నూరు లోని సీఐటీయూ కార్యాలయం వద్ద జరిగిన మేడే జెండా ఆవిష్కరణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం వి సుకన్య ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తు న్నాయని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు, అంగన్వాడీనాయకులు ఎం రమేష్ బాబు పిడి విజయలక్ష్మి, విజయ, రామలక్ష్మి, సిపిఎం నాయకులు ప్రభుదాసు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో చేబ్రోలు కొత్త రెడ్డిపాలెం లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అలాగే చేబ్రోలు సెంటర్లో ఆటో, రిక్షా స్టాండ్, వడ్లమూడి లోని సిడబ్ల్యుసి గూడెంలో ముఠా కార్మికులు సిఐటియు జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

ప్రజాశక్తి - కొల్లిపర: కొల్లిపరలో మేడే కార్యక్రమంలో సిఐటియు నాయకులు ములకా శివసాంబిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకుల కోట చంద్రశేఖర్, సుందర్రావు షేక్ బాషా అజారుద్దీన్ మొల్లోల రమేష్ సంతోష్ కుమారి తిరుపతమ్మ వానలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల: దుగ్గిరాల రైలు పేటలో మేడే జండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు జె ట్టి బాలరాజు ప్రసంగించారు.

ప్రజాశక్తి - మేడికొండూరు: పేరేచర్లలో నీకో మిల్లులో, మేడికొండూరు, సిరిపురం ప్రాంతాలలో మేడే జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో నాయకులు బి శ్రీనివాస రావు, బి రామకృష్ణ ప్రసంగిం చారు.

ప్రజాశక్తి తెనాలిరూరల్ : స్థానిక గాంధీచౌక్ తాపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి సిఐటియు జిల్లా కార్యదర్శి కె బాబు ప్రసాద్ ప్రసంగించారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు : మేడే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని విధానం, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయడం కోసం నేటి కార్మిక వర్గం పోరాడటమే నిజమైన మే డే స్ఫూర్తిని కొనసాగించడం అని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు అన్నారు. మే డే సందర్భంగా ప్రత్తిపాడు మండల కేంద్రంలో ఆటో స్టాండ్ ల వద్ద సిఐటియు పతాక ఆవిష్కరణలు ఆటో స్టాండ్ అధ్యక్షులు గాలి నాగరాజు, మాణిక్యరావు, యాకోబులు చేశారు. కార్యక్రమ ంలో నాయకులు కె ఆదినారాయణ, సిఐటియు నాయకులు సిహెచ్ రమేష్, కే ప్రసాద్, రంగనాయకులు, మధు, రంగారావు, వెంకటేశ్వరావు, వేణు పాల్గొన్నారు. కాకుమానులో జెండా ఆవిష్కరణలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు పోలూరి ప్రసాద్, వీరంజనేయలు పాల్గొన్నారు. వట్టిచెరుకూరులో మేడేజెండా ఆవిష్కరణ, సభలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టి నాగరాజు ం మే రాంబాబు పాల్గొన్నారు

ప్రజాశక్తి - ఫిరంగిపురం: మండలంలో ఫిరంగిపురం, పొనుగుపాడులో మేడే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ఎస్‌కె మస్తాన్‌వలి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు గుంటుపల్లి వెంకటేశ్వరరావు, కోసూరి కోటేశ్వరరావు వై నాగేశ్వరరావు కె వెంకటరావు సాగర్ హరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై హక్కుల కోసం పోరాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. తాడికొండలోని పోలీస్ స్టేషన్, పంచాయతీకార్యాలయం వద్ద వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు చింతల భాస్కర్ రావు కనగాల పూర్ణచంద్రరావు, బీఎస్పీ పార్టీ నాయకులు ఎస్ బాబురావు, స్నేహ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ జగన్, జానీ, నంభాని, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

నంబూరులో

మంగళగిరిలో

మంగళగిరి సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

పొనుగుపాడులో

ప్రత్తిపాడులో

తాడికొండలో

తెనాలిలో

ఉండవల్లిలో

తాడేపల్లిలో

తాడేపల్లి రూరల్ లో

తుళ్లూరులో

వట్టిచెరుకూరులో

నాటుసారా రహిత గ్రామమే లక్ష్యంగా నవోదయం

ప్రజాశక్తి - మాచర్ల

నాటుసారా రహిత గ్రామమే లక్ష్యంగా నవోదయం2.0 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ తెలిపారు. ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన నవోదయం కార్యక్రమముపై మండల స్థాయి కమిటీ సభ్యులైన మాచర్ల తహశీల్దార్ కిరణ్, ఫారెస్ట్ ఆఫీసర్ విజయ లక్ష్మి, మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణలు స్థానిక తహశీల్దార్ వారి కార్యాలయములో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. నాటు సారాయిని నిర్మూలించటానికై మండలములో హసనబాద్ తండా, చింతలతండా, రేగులవరం తండా గ్రామాలలో నాటు సారాయిని నిర్మూలించటానికి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని, నిరంతర నిఘా ఏర్పాటు చేస్తూ, వచ్చిన సమాచారం ప్రకారం దాడులు నిర్వహించటానికి గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి ఐదు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసుకోవటం జరిగినదని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మాచర్ల మండలాన్ని నాటుసారా రహిత మండలముగా ప్రకటించుకోవాలని అందు కోసం పాత ముద్దాయిలందరిపై నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైతే నాటు సారాయి కాయడం మానుకొంటారో వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధికై వారి కుటుంబ వివరాలు సేకరించి, వారి యొక్క జాబితాను కలెక్టర్ కు వీలైనంత త్వరగా పంపుతామని తహశీల్దార్ కిరణ్ తెలిపారు. నాటు సారాయి తయారీకి ప్రధాన ముడి సరుకయిన బెల్లం కొనుగోలు, అమ్మకాలను క్రమబద్దీకరిస్తూ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని చర్చించుకున్నారు. ఎవరైన ఫారెస్ట్ భూములలో నాటు సారాయి కాసినట్లయితే ఎక్సైజ్ చట్టాలతోపాటు ఫారెస్ట్ చట్టాలు కూడ అమలుపరుస్తామని ఫారెస్ట్ ఆఫీసర్ విజయ లక్ష్మి తెలిపారు. నవోదయం కార్యక్రమము విజయవంతం కావటానికి ప్రజలు అందరూ సహకరించాలని, నాటు సారాయికి సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8555966363 కి తెలియపరచాలని అధికారులు కోరారు.

నవోదయం కార్యక్రమంపై రివ్యూ జరుపుతున్న అధికారులు

వాటర్ సప్లయ్ సివరేజ్ సబ్ డివిజన్ డిఇఇగా మనోహర్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలనీ వాటర్ సప్లయ్ సివరేజ్ సబ్ డివిజన్ డీఇఇగా జి.మనోహర్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు నెల్లూరు లోని తెలుగు గంగ ప్రాజెక్ట్ కొత్తూరు డివిజన్ ఏఇఇగా మనోహర్ బాబు విధులు నిర్వహించి పదోన్నతిపై నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలనీకి డిఇఇగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కాలనీ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మనోహర్ బాబును డిఇఇ మురళీధర్, జేఈ హిమబిందు, సీనియర్ అసిస్టెంట్ ఖాసిమ్, సూపరింటెండ్ మీసాల వెంకటేశ్వర్రావు,సిబ్బంది అభినందించారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

ప్రజాశక్తి - మాచర్ల

అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని జల వనరుల శాఖ లింగంగుంట్ల ఎస్ ఈ కృష్ణ మోహన్ అన్నారు. జల వనరుల శాఖ ఈఈ యాచం శ్రీహరి పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మాచర్ల పట్టణంలోని స్థానిక కార్యాలయంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈఈ శ్రీహరి నిబద్ధతతో పనిచేసే అందరి మన్ననలు పొందాడని కొనియాడారు. అనంతరం ఉద్యోగులు శ్రీహరి దంపతులను పూల మాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఈఈ మురళీధరన్, డిఈలు, జేఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనం సృజనాత్మకతను వెలికితీస్తుంది

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న సఋజనాత్మకతను వెలికి తీయడానికి చిత్రలేఖనం ఎంతగానో దోహదం చేస్తుందని గ్రంథాలయ అధికారి కె.ఫణిభూషణ్ అన్నారు. పట్టణంలోని మాచర్ల శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు లో 4వ రోజు గురువారం చిత్రలేఖనం, పేపర్ కటింగ్ డ్రాయింగ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు గీసిన చిత్రాలను ప్రదర్శించారు. ఇందులో జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ గరల్స్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు పంచాయతీ ఆధ్వర్యంలో నీటి ఎద్దటి తీవ్రంగా ఉన్న బజార్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు సెక్రటరీ వెంకయ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కొండ కింద బజారు, ముస్లిం బజారు 10వ వార్డు, ఎన్టీఆర్ బజారు, ముదిరాజుల కాలనీ, సినిమాహాలు సెంటర్ లో ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిణీ చేస్తు టర్లలో న్నట్లు చెప్పారు. రోజుకు రెండు నుంచి మూడు సార్లు ఆయా వీధుల్లో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. క్రోసూరు మండలం దొడ్లేరులో కూడా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రెండు మూడు రోజుల్లో మరమ్మతులు చేసి పైపు లైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

మహాత్మా గాంధీలో న్యూరాలజి సేవలు పున:ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైద్య రంగంలో అన్ని విభాగాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పల్నాడు జిల్లాకే తలమానికంగా నిలిచిన మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో న్యూరాలజిస్ట్ సేవలు పున్నప్రారంభం అయ్యాయి. న్యూరాలజి విభాగంలో అత్యంత అనుభవం కలిగిన డాక్టర్ మెదబలిమి సౌమ్య ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో న్యూరాలజి సేవలు తమ హాస్పిటల్లో అందుబాటులో ఉంటాయని హాస్పిటల్ అధినేత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కారసాని శ్రీనివాస రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్యకు డాక్టర్ కారసాని శ్రీనివాస రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ గత 20 ఏళ్గా పల్నాడు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యంత నాణ్యత ప్రమాణాలతో కూడిన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్న మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వేదికగా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వచ్చిన అవకాశం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ డి.శ్రీకాంత్ ప్రసాద్, డాక్టర్ ఏ.అశ్విని, డాక్టర్ వై.నవీన్, డాక్టర్ ప్రవీణ్, విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సౌమ్యకు స్వాగతం పలుకుతున్న డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి

కులగణనకు కేంద్ర ఆమోదం పట్ల హర్షం...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుల గణన ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు, ధర్మ యుద్ధం చేసిన ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఎట్టకేలకు విజయం సాధించారని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను అన్నారు. స్థానిక పల్నాడు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి గురువారం నివాళులర్పించారు. బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ జన గణనతో పాటు సమగ్ర కుల గణన జరుపుతామని కేంద్ర మంత్రి మండలి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు కొల్లిపర బాలాజీ,మండల అధ్యక్షులు గురు ఆంజనేయులు, యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి సంఘం నాయకులు

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఏపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి మండలం పేరూరు పాడు గ్రామంలో గురువారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ కొత్త పెన్షన్లకు త్వరలో ప్రభుత్వం అనుమతిస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. పేరూరుపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడి బిల్డింగ్ పలు అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరిన విధంగా ఐదేళ్లలో విడతలవారీగా అభివఅద్ది పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

పీఎం సభను విజయవంతం చేయాలి..

అమరావతి రాజధాని పునరనిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కోరారు. పీఎం సభను విజయవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలు పిలుపునివ్వడం జరిగిందని, పల్నాడు జిల్లా నుండి వేలాదిగా రాజధాని పున నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

ఘనంగా సర్దార్ కాసు వెంగళరెడ్డి వర్థంతి వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్లలో గురువారం జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సర్దార్ కాసు వెంగళరెడ్డి 46వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో ఉన్న కాసు వెంగళరెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ సర్దార్ కాసు వెంగళరెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి, వైసిపి నాయకులు కల్లి పిచ్చిరెడ్డి, కల్లి వెంకటప్పారెడ్డి, కల్లి వెంకటరెడ్డి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అమ్ములు ఫ్యాషన్ సౌజన్యంతో మహిళా కార్మికులకు వస్త్ర బహూకరణ..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్ములు ఫ్యాషన్ నిర్వాహకులు పాశం సురేష్, సౌజన్యంతో మాలెంపాటి గోపీనాథ్, మాలెంపాటి అలేఖ్య చేతుల మీద గా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు,బి.శ్రీను నాయక్ కౌన్సిలర్ వి.కోటానాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, బి. చిన్న నాయక్, కొండ్రముట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా అండర్-9 చెస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పల్నాడు జిల్లా చెస్ డెవలప్మెంట్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అండర్-9 చెస్ జట్ల ఎంపిక పోటీలను పట్టణంలోని కఅష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో మొదటి రెండు స్థానాలలో నిలిచిన మాగ్నస్, నీల్ ప్రజ్ఞాన్, బాలికల విభాగంలో రుత్విక రెడ్డి, శ్రీవిహారిక ఈ నలుగురు ఈనెల 3, 4 తేదీ లలో విజయవాడలో జరిగే అండర్- 9 రాష్ట్రస్థాయి పోటీలలో పల్నాడు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ యన్.హరీష్ చంద్ర పాల్గొని మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఎన్.హరీష్ చంద్ర పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలను కలిసిన ఎంపీడీఓ

ప్రజాశక్తి - నాదెండ్ల

ఉపాధి హామీ కూలీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీడీవో స్వరూప రాణి మండలంలోని నాదెండ్ల గ్రామంలో గురువారం ఎంపీడీవో స్వరూప రాణి ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రధాన మంత్రి బీమా యోజన పథకాల గురించి వివరించడం జరిగింది. పథకాల వల్ల జరిగే లాభాలను కూలీలతో చర్చించి భీమా చేయించుకునేటట్లుగా మాట్లాడటం జరిగింది. అనంతరం పని ప్రదేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రథమ చికిత్సకు అవసరమయ్యే మందులు, మంచినీటి సదుపాయం సదుపాయాల గురించి వివరించి అవగాహన కల్పించారు.

అమరావతి పునర్నిర్మాణం చారిత్రాత్మక ఘట్టం

ప్రజాశక్తి - తెనాలి

అమరావతి రాజధాని పునర్నిర్మాణం చారిత్రాత్మక ఘట్టమని జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈనెల 2న అమరావతి రాజధాని పర్యటనకు ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపద్యంలో సభను విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బిటి నాయుడు, కూటమి పార్టీల నాయకులతో తెనాలిలో గురువారం ఆయన సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజధాని, పోలవరం నిర్మాణం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షగా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆ కల

మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్సీలు

సాకారం దిశగా అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రాజధాని నిర్వీర్యమైందని దుయ్యబట్టారు. రాజధాని పున:నిర్మాణంతో రాష్ట్రం గాడిన పడుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతం రాజధానిలో భాగమని, కూటమి ప్రభుత్వం తలపెట్టిన పునర్నిర్మాణంకి మద్దతు తెలపాలని కోరారు. మోడీ రాకతో ఆంధ్రప్రదేశ్‌కి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఎమ్మెల్సీ బి.టి.నాయుడు మాట్లాడుతూ రాజధానికి జగన్ చేసిన గాయాలను పోగొట్టడానికి మోడీ వస్తున్నారని సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిని కలిసిన గంజి

ప్రజాశక్తి - మంగళగిరి

ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబును మాజీ మున్సిపల్ చైర్మన్, మంగళగిరి జనసేన పార్టీ నాయకులు, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. సొంత మగ్గాలపై నేసిన పట్టు శాలువతో చిరంజీవి నాగబాబు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగబాబు జనసేన పార్టీ అభివఅద్ధికి కఅషి చేయాలని చిరంజీవిని కోరారు.

మా మనవలు, ముది మనవళ్లు కూడా పోరాటం చేస్తారు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయమైన ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించకుంటే మా మనవలు... ముది మనవళ్లు పోరాటం చేసే సాధించుకుంటారని బ్రహ్మానంద పురంలోని కార్మికుల పోరాట శిబిరం వద్ద గురువారం పెద్ద ఎత్తున హాజరైన కార్మిక కుటుంబాలు ప్రతిన భూనారు. నష్టపరిహారం వచ్చేంతవరకు కలిసికట్టుగా ఐక్యంగా పోరాటం కొనసాగిద్దామని శపథం తీసుకున్నారు. కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు 149వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై రమాదేవి, ఈ సారమ్మ, టి.దుర్గా భవాని, శివకుమారి, యు కాశమ్మ కూర్చున్నారు, తొలుత మేడే వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, సూర్య ప్రకాష్ రావు, ఆర్.ఇస్రాయెల్, కె.అగ్గయ్య, వై.సాంబయ్య, వై.సుబ్బారావు, సుబ్బారావు, యెహోషువ, ఎం.గురవయ్య, ఎం.చరణ్, టి.నిశాంత్ సాయి, సరిత శ్రీ ఆద్య, అలేఖ్య, హర్షిత, నాగ వెంకట సాయి, బి.నవనీతం, లక్ష్మి, డి.రమణ, యు రమణ, ఎస్.కె ఇమాంబి, శివకుమారి, సువర్ణ కుమారి, సుభాని, డి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎస్ఆర్ఎంలో మెషినరీ పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఈనెల 3వ తేదీన మహిళలకు వివిధ రకాల మెషినరీని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అందించనుంది. మొత్తం రూ.72 లక్షల విలువైన యంత్రాలను మహిళల కోసం సిద్ధం చేసింది. శనివారం సాయంత్రం యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగనున్న కార్యక్రమంలో వీటిని పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు మరియు గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

కేసన ధర్మ యుద్ధం విజయవంతం..

ప్రజాశక్తి - మంగళగిరి

కుల గణన జరిపించడం ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు, ధర్మ యుద్ధం చేసిన ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఎట్టకేలకు నేటితో విజయం సాధించారని గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు. గురువారం మంగళగిరి బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఈసారి జరిపే జన గణనతో పాటే సమగ్ర కులగణన జరుపుతామంటూ కేంద్రమంత్రి మండలి నిర్ణయించడాన్ని హర్షిస్తూ విజయోత్సవ సభ జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తిరువీధుల కిరణ్, యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, మహిళా అధ్యక్షురాలు జి జయలక్ష్మి, దానా గౌడ్ పాల్గొన్నారు.

సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

ప్రజాశకి-పెదందిపాడు

సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలని సి.పి.ఎం.పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు. మేడే, సుందరయ్య జయంతి సందర్భంగా గురువారం పెదనందిపాడులోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో షేక్ షమి, మర్రి లక్ష్మి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడారు సుందరయ్య జీవితం ఆదర్శ ప్రాయమని అన్నారు. తన పేరులో రెడ్డి అనే పదం కులాన్ని చూపిస్తుందని తన పేరులోని రెడ్డి పదాన్ని తొలగించుకున్న గొప్ప వ్యక్తి సుందరయ్య అని అన్నారు. పేదల కోసం తన ఆస్తి మొత్తాన్ని పంచిపెట్టిన వ్యక్తి సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాపు వెంకట సుబ్బారావు, నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు పాల్గొన్నారు.

సుందరయ్యకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

కార్మిక దినోత్సవం అయిన మేడే కార్యక్రమాన్ని మంగళగిరి ఏరియా ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరిలో ర్యాలీ నిర్వహించి, పలుచోట్ల ఎర్రజండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.శ్రీను, ఎస్కె. కాశీం, బి.కృష్ణ, కె.బాబి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుంటూరు

ప్రజాక్షేమమే పరమావధిగా, ఉద్యమాలే ఊపిరిగా ప్రజాసేవలో జీవితం గడిపిన నిష్కళంక నాయకులు పుచ్చపల్లి సుందరయ్య అని అవగాహన సభ్యులు అన్నారు. సుందరయ్య జయంతి సందర్భంగా అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అవగాహన సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, విద్యావేత్త ఆర్.వి.సింగరయ మాట్లాడుతూ సంపన్నుల కుటుంబంలో పుట్టినా వారసత్వంగా వచ్చినదంతా ప్రజాసేవకే ఇవ్వటమే గొప్ప విషయం అన్నారు. పాతిక సంవత్సరాలు పార్లమెంటరీ జీవితం ద్వారా నిజమైన రాజకీయ నేతకు నిదర్శనంగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో జీవన సంధ్య అధ్యక్షులు సిహెచ్.కృష్ణారావు, సంస్థ సభ్యులు వెంకటరత్నం, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

కార్మికుల సంక్షేమానికి ఏర్పాటైన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వివేకవర్ధన్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట తాపీ వర్కర్స్ అసోసియేషన్ భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గన్న న్యాయమూర్తి వివేకవర్ధన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు, స్వయం ఉపాధి కార్మికులు అసంఘటిత కార్మిక రంగం కిందకు వస్తారని చెప్పారు. అసంఘటిత రంగ కార్మికుల చట్టం 2008 ఎ ప్రకారం కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమం అందించటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధి అని చెప్పారు. పలు కార్మిక చట్టాలపై వివరించారు.

మాట్లాడుతున్న జడ్జి వివేకవర్ధన్

ఆయా చట్టాలపై కార్మికులు అవగాహన పెంచుకోవాలన్నారు. తొలుత మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు ఎం. విజయకుమార్ బి.ఎం.సుభాని, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.వై.రాజు, డి.నాగరాజు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థిని ఢీకొన్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ వాహనం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రధాన ముఖ ద్వారం వద్దే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య రుజమధుమూర్తి కారు వర్సిటీ విద్యార్థిని ఢీకొట్టడం వర్సిటీ విద్యార్థులకు ఆందోళన కలిగించింది. కారు డ్రైవర్ రాజేష్ అతివేగంతో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన ద్వారం వద్దే ద్విచక్ర వాహనంపై నెమ్మదిగా హెల్మెట్ ధరించి వెళుతున్న ఎం.ఏ.మొదటి సంవత్సరం చదువుతున్న టి.మహేష్‌ను కారుతో గుద్దడం ఆపై ఆగకుండా అక్కడివారిని బెదిరించి ముందుకు సాగడం జరిగిపోయాయి. తోటి సహచర విద్యార్థులు, వసతి

త్రుటిలో తప్పిన ప్రమాదం

గఅహ వార్డెన్ తదితరులు హుటాహుటిన గాయాల పాలైన విద్యార్థిని స్థానిక ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించడం జరిగినది. కారు డ్రైవర్ దే తప్పయినప్పటికీ బహిరంగంగా తప్పు చేసినప్పటికీ వర్సిటీ సిబ్బంది మౌనం వహించడం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. వర్సిటీ సెక్యూరిటీ సిబ్బందిని సైతం కారు డ్రైవర్ అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం చెబితే ఉద్యోగాలలో నుంచి పీకించి వేస్తానంటూ హెచ్చరించడం పలువురిని విస్మయ పరిచింది.

టవల్స్ అందజేస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజారోగ్య కార్మికులకు టవల్స్ పంపిణీ

ప్రజాశక్తి - గుంటూరు

మేడే సందర్భంగా ప్రజారోగ్య కార్మికులకు మానవత స్వచ్ఛంద సంస్థ టవల్స్ అందించడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ వారు కార్మికులకు గురువారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో టవల్స్ అందించారు. కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజారోగ్య రక్షణకు పాటుపడే కార్మికులను గుర్తించి వారికి టవల్స్ ఇవ్వడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పి.రమేష్, అధ్యకులు శ్రీనివాస్, కార్యదర్శి సతీష్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, బిఎస్పీ నాయకులూ వాసు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంచేందుకే శిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి - తెనాలి

పుస్తక పట్టణంలో విద్యార్థులు

స్థానిక నెహ్రూ రోడ్డు లోని శాఖా గ్రంథాల యం లో విద్యార్థు లకు ప్రారం భమైన వేసవి శిక్షణ శిబిరాలు గురువారం నాల్గవ రోజుకి చేరాయి. విద్యార్థులు పుస్తక పఠనం, కథలు చెప్పడం, కథలు రాయడం, చిత్రలేఖనం, చెస్, క్యారమ్స్ వంటి కృత్యాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇన్చార్జి గ్రంథాలయాధికారిణి ఎస్.లావణ్యసుధ మాట్లాడు తూ విద్యార్థులలో దాగివున్న సఅజనకు పదును పెట్టేందుకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు వేసవిసిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఏపీ అభివృద్దే సీఎం, డిప్యూటీ సీఎంల ధ్యేయం

ప్రజాశక్తి - మంగళగిరి

అమరావతి రాజధాని అభివృద్దే సీఎం, డిప్యూటీ సీఎంల ధ్యేయమని జనసేన పార్టీ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి పున ప్రారంభ కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు.

ఘనంగా వి.బి.ఎస్. ముగింపు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని పార్క్ రోడ్ల గల ఇమ్మానియేల్ చర్చిలో బి.రవి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన వేసవి విరామ బైబిల్ పాఠశాల ఘనంగా గురువారం ముగించారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ ర్యాలీ నిర్వహించి పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచల రాణి, ఆలివ్ రిచర్డ్స్, మేరీ ఫ్లోరెన్స్, శ్వేత, హ్యాపీ న్యూటన్, హెప్సిబా పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి - గుంటూరు

వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులు కథలు చదవటం, కథలు వినడం, మాథ్స్ క్లాస్, స్పోకెన్ ఇంగ్లీష్, దేశభక్తి గీతాల కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. జూన్ 6వ తేదీ వరకూ ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఉపగ్రంథ పాలకులు కె.ఝాన్సీలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు కె.చిన్నపరెడ్డి, యన్.నాగిరెడ్డి, శాంతిభాయి, వంశీకృష్ణ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికులు ఎమ్మెల్యేకు ఖాకీ చొక్కాను బహుకరించగా, దానిని ఎమ్మెల్యే ధరించారు. కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, అమర్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవి చంద్ర యాదవ్, టిడిపి నాయకులు సింహాద్రి కనకాచారిలు కార్మికులకు స్వీట్లు తినిపించి, శాలువాలు కప్పి "మే డే శుభాకాంక్షలు" తెలిపారు. ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షులు షేక్ మీరావలి (బుడే) అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో టి. యన్. టి . యూసి నేతలు గుంటుపల్లి శేష గిరి రావు, మదమంచి శ్రీనివాస్, ప్రభు దాస్ పాల్గొన్నారు.

కార్మికులకు స్వీట్లు తిన్పిస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ప్రజాశక్తి మేడే సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మేడేను పురస్కరించుకుని ప్రజాశక్తి దినపత్రిక గురువారం ముద్రించిన ప్రత్యేక సంచికను పలువురు ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నశీర్ అహ్మద్, అమర్నాథరెడ్డి, మేయర్ కోవెలమూడి రవీంద్ర తమ కార్యాలయాల్లో వేర్వేరుగా ఆవిష్కరిం చారు. స్థానిక నాయకులు, ప్రజాశక్తి ఉద్యోగులు, ఎవిడి శర్మ, కె సుధీర్, సిబ్బంది, పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా డాక్టర్ పీఎంవీ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పీఎంవీ రావు విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గడిచిన 26 సంవత్సరాలుగా పనిచేస్తూ విశేషమైన సేవలను అందించారు. ఈ సందర్భంగా పీఎంవీ రావు మాట్లాడుతూ యూనివర్సిటీలోని విద్య, పరిపాలన కార్యకలాపాలను సమన్వయం చేసుకుని సమర్ధవంతంగా పనిచేయడానికి కషి చేస్తానన్నారు. బోర్డు, అకడెమిక్ కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, యూజీసీ, ఏఐసీటీఈ, నాక్, ఎన్‌బీఏ వంటి సంస్థలకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారాన్ని అందిస్తానన్నారు. యూనివర్సిటీను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ స్టేడియం అభివృద్ధికి చర్యలు

సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన మేయర్ రవీంద్ర

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంను రానున్న కాలంలో అత్యాధునిక వసతులతో కూడిన క్రీడాకేంద్రంగా అభివద్ధి చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం స్టేడియంలో నెలరోజుల పాటు జరుగనున్న సమ్మర్ క్యాంపు ను నగర్ కమిషనర్ పులి శ్రీనివాసులు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన వారు భవిష్యత్‌లో ఉత్తమ క్రీడాకారులుగా తయారయ్యారన్నారు. త్వరలో స్టేడియం సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.కమిషనర్ గారు మాట్లాడుతూ స్టేడియంలో, అలాగే స్విమ్మింగ్ పూల్‌లో మే 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉంటుందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5:30 నుండి 7 గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, స్కేటింగ్, టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా, ధ్యానం, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్‌లో శిక్షణ ఇస్తారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మర్ క్యాంపునకు అతి తక్కువ సమయంలో 427 మంది నమోదు చేసుకున్నారని, చిన్నారులు వేసవి సెలవుల్లో జరిగే క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకటకష్ణయ్య, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, షేక్.మీరావలి, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, స్టేడియం మాజీ సెక్రటరీ డి. శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లాల్ వజీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్

యమున,రాఘవరావు దంపతులకు సోమేపల్లి పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

నిజాయితీ గల అధికారిగా ప్రభుత్వ సేవలు అందించటంతో పాటు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘాన్ని నిర్మించి పలువురు కవులను రచయితలను గుర్తించి వెలుగులోనికి తెచ్చిన మహామనీషి సోమేపల్లి వెంకటసుబ్బయ్య అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య జయంతి, సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ సభకు అధ్యక్షత వహించగా పాపినేని శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ రైతాంగ ఈతి బాధలను తన రచనల ద్వారా వ్యక్తీకరించారు అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కవిగా, కార్యకర్తగా రాష్ట్ర ప్రజలకు వెంకటసుబ్బయ్య ఎనలేని సేవలందించారన్నారు. డాక్టర్ భూసరపల్లి వెంకటేశ్వర్లు, గుళ్ళపల్లి సుబ్బారావు, కందిమళ్ల శివప్రసాద్, నానా సోమేపల్లి వ్యక్తిత్వం, కవి హదయాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెక్కలు వచ్చాయి కథా పురస్కారం రచయిత్రి సి.యమున, రాఘవరావు దంపతులను ఘనంగా సత్కరించి పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ఎస్ఎం సుభాని, శ్రీవశిష్ట సోమేపల్లి, తాటికోల పద్మావతి, దారి వేముల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

యమున, రాఘవరావు దంపతులకు పురస్కారం అందచేస్తున్న సాహితీవేత్తలు

లేబర్ కోడ్‌ల రద్దుకు మేడే స్ఫూర్తితో పోరాటం..

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గుంటూరు నగరంలో అనేక ప్రాంతాల్లో ఎర్రజెండాలు ఎగురవేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా ఉండాలని, కార్మిక చట్టాలను కాలరాస్తూ తెచ్చిన లేబర్ కోడల్ రద్దు కోసం పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. అనేక చోట్ల మజ్జిగ పంపిణీ చేపట్టారు. ప్రజాశక్తి-గుంటూరు

కార్మిక హక్కుల్ని హరించే లేబర్ కోడ్‌ల రద్దు కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. స్థానిక అశోక్ నగర్‌లో నిర్వహించిన మేడే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఎ.నికల్సన్ ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో 16 గంటల పని విధానం తగ్గించాలని జరిగిన పోరాటం నుండి మేడే ఉద్భవించిందన్నారు. కానీ నేడు పాలకులు తిరిగి పాత విధానంలోకి కార్మికుల్ని నెట్టడానికి, పనిగంటలు పెంచటానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అందుకోసమే 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారన్నారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వై.కృష్ణకాంత్, స్థానిక నాయకులు సత్యనారాయణ, ఎ.కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

సిపిఎం ఆధ్వర్యంలో... : మేడే సందర్భంగా నగరంలోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్, పాతగుంటూరు గ్రంధాలయం, సుద్దపల్లి డొంక, ప్రగతి నగర్, కొత్తపేట రామిరెడ్డితోట, అశోక్ నగర్ ప్రాంతాల్లో ఎర్రజెండాలు ఆవిష్కరించారు. సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ

జెండాలను సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, పార్టీ నాయకులు ఎల్.అరుణ, ఆది నికల్సన్, నక్కా మస్తాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.ముత్యాలరావు, టి.శ్రీనివాసరావు, షేక్.ఖాసిం షహీద్, ఎస్.కార్తీక్, రాగి వెంకటేశ్వరరావు, షేక్.అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నగర్ ప్రాంతంలో ..: స్థానిక నెహ్రూ నగర్ సిపియం శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మేడే జెండాలు ఆవిష్కరించారు. గడ్డిపాడు, గణేష్ నగర్, నవభారత్ నగర్, రామిరెడ్డితోట, వెంకటాద్రిపేట, సీతారామ్ నగర్‌లో సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. రామిరెడ్డితోట సుందరయ్య గ్రంధాలయం వద్ద సిపియం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టి.రాధ, సిహెచ్. సుబ్బరాయుడు, కోలా వాసు, ఎన్.మస్తాన్, డి.మస్తాన్, రోజమ్మ, ఎస్తేరు, షేక్.అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో..: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో విద్యుత్ భవన్, విద్యుత్ స్టోర్స్, సబ్ స్టేషన్లలో పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.రాంప్రభాకర్, నాయకులు చెన్నకేశవులు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.పవన్, జిల్లా కోశాధికారి కె.రాంబాబు, స్టోర్స్ హమాలీ యూనియన్ నాయకులు విల్సన్ పాల్గొన్నారు.

ఆటో, ముఠా కార్మికుల యూనియన్ల ఆధ్వర్యంలో..

మేడే సందర్భంగా నగరంలోని పలు ఆటో స్టాండ్‌లు, మున్సిపల్ మస్టర్ పాయింట్లు, ముఠా అడ్డాలు, భవన నిర్మాణ కార్మిక అడ్డాలు, కోల్డ్ స్టోరేజిలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కార్మిక వాడల్లో పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణలు చేశారు. సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణ, కె.ముత్యాలరావు, ఎల్.ఎస్.భారవి, షేక్.మస్తాన్‌వలి, జి.వెంకటరావు, సలీం మాట్లాడుతూ కార్మిక హక్కులను హరిస్తున్న లేబర్ కోడల్ రద్దు కోసం మే 20న

జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, కె.శివయ్య, వై.ప్రభుదాసు, కె.కొండలు, టి.వెంకటేశ్వర్లు, రత్నకుమారి పాల్గొన్నారు.

ఎల్ఐసి కార్యాలయం వద్ద..: స్థానిక అరండల్‌పేటలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద ఎల్ఐసి ఉద్యోగులు మేడే కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వివికె.సురేష్ యనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు కౌసర్ జానీ, ఆర్‌విఎస్ శ్రీనివాస్, జె.రాజేంద్రప్రసాద్, ఎం.రాజేశ్వరరావు, కె.సీతారామాంజనేయులు, వి.కృష్ణంరాజు, పి.ఉదయభాను, కె.వి.సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, రామస్వాతి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో...

స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద మేడే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు చెన్నుపాటి లక్ష్మయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యూటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయులు టి.వినోద ఆవిష్కరించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 11 లక్షల ప్రభుత్వ పోస్టులలో ఐదున్నర లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారన్నారు. మిగిలిన పోస్టులలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, వారికి కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం శ్రమదోపిడీ చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజేశఖర్‌రావు, ఎం.కళాధర్, రాష్ట్ర, జిల్లా నాయకులు ఎ.ఎన్.కుసుమకుమారి, టి.ఎస్.ఎల్.మల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, పి.వి.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, వై.నాగమణి, ఎండి.దౌలా తదితరులు పాల్గొన్నారు.